ప్రశ్న: హిందూత్వములో దయ్యమున్నదా? హిందూత్వములో దయ్యము అనగా ఏమిటి?

జవాబు: మరియొకసారి హిందూత్వము మరియు క్రైస్తవ్యమునకు మధ్యగల భేదమును ఎత్తి చూపే ప్రశ్నను మనమిక్కడ కలిగియున్నాము. లేక, వాస్తవానికి, ఈ భేదము సామాన్యముగా హిందూత్వమువంటి ఈశాన్య మతములు, బౌద్ధమతము మరియు యూదామతము, జొరాష్ట్రియన్ మతము, క్రైస్తవ్యము మరియు ఇస్లాంవంటి పాశ్చాత్య అద్వైత మతముల మధ్యనున్నది. ఈ ప్రశ్నకు జవాబిచ్చుటకు నేను మూడు వివిధ తరగతుల మద్దతు కోరుచున్నాను: దయ్యము, ట్రిక్‌స్టార్ (చమత్కారి) మరియు అపవిత్రాత్మ. ప్రజలందరు ఈ రోజున "దయ్యము" అంటే పాశ్చాత్య ఏకైక దేవుని నమ్మే మతములలోనున్న భావన అని అర్థము చేసికొంటారు; వాస్తవానికి, ఈ మతములలో కేవలము నిజంగా ఇది పిలవుతుంది ఎందుకనగా ఈ పాత్రయొక్క అసలు స్వభావము దేవునికి "విరోధి" లేక " ప్రత్యర్థి "వలెనున్నది. ఈ జీవియొక్క సారాంశమేమనగా అతడు దేవునిని వ్యతిరేకించే పాత్ర. ఈ మతములలో దయ్యము ఏ విధంగా పనిచేయునో కొన్ని ఉదాహరణలు ఇక్కడ ఉన్నవి. హెబ్రీ లేఖనములలో (పాత నిబంధన) అతడు " సాతాను "అని పిలువబడ్డాడు, తరచుగా అతడు కనబడకపోయినప్పటికి, మనము అతనిని యోబు మొదటి అధ్యాయములో యోబుయొక్క ప్రతిష్ఠను, తద్వారా దేవుని స్వంత విచక్షణను కించపరచుచూ కన్పించును. యోబు దేవుడనుకొన్నంత నీతిపరుడు కానట్లైతే, దేవుడు కూడ ఆయననుకొన్నంత బుద్ధి కుశలత కల్గినవాడు కాదు. అది, కనీసము, సాతానుయొక్క వ్యూహము. తర్వాత, క్రొత్త నిబంధనలో, ప్రతిసారి దేవుని విమోచన కార్యమునకు సాతాను తిరగబడి దేవుని శక్తిని నిర్వీర్యము చేయుటకు ప్రయత్నిస్తుంది. కాబట్టి, మనము అతనిని క్రీస్తు పరిచర్యలో (మత్తయి 4 మరియు లూకా 4)లో ప్రారంభంనుండి క్రీస్తును ఆయన మార్గమునుండి తొలగిపోవుటకు శోధించుచుండడము చూస్తాము. ఇస్లాంలో కూడ దయ్యమున్నది. అతడు ఇబ్లిస్ అనియు సాతాను అనియు పిలువబడుచున్నాడు, అతడు దేవుడు (అల్లా) శాసించిన రీతిగా ( ఖురాన్ 2:34 ) ఇతర దూతలతోపాటు ఆదాము ముందు తలవంచడం ఇష్టపడక చాల గర్వముతో ఉండెను. అప్పటినుండి దేవునియందుగల భక్తినుండి ప్రజలను తొలగించి, వారిని తప్పు దోవలకు ఆకర్షించడానికి పనిచేసెను.

దయ్యము, బహుశ అత్యంత గొప్ప పాత్రను పోషించిన మతము జొరాష్ట్రియనిజమ్. పార్సిజమ్ పేరు క్రింద మన కాలముపరకు పట్టు విడువక కొనసాగిన ఈ మతములో దేవుడు ( అహుర మజ్ద ) వేరే మతములన్నిటికంటె సాతాను ( అహ్రిమన్ )చే చాల ఎక్కువగా వ్యతిరేకించబడినట్లు ప్రజలు నమ్మెదరు. అహ్రిమాన్ దేవుని శక్తికి దాదాపు సమమైన శక్తిని కలిగి, దేవుని సమస్త కార్యములను - సత్యము, న్యాయము, సౌందర్యము, వెలుగులను అతని స్వంత గుణమైన సత్యాన్ని మరుగుపరచే - అబద్ధము, అన్యాయము, వికారత్వము మరియు చీకటితో వ్యతిరేకించును. ఈ మతమంతయు దేవునికి సాతానుకు మధ్య ఈ వ్యతిరేకతతోనే సృష్టించబడింది.

ఇప్పుడు నేను ఈ ఉదాహరణలన్ని సాతానుయొక్క భావన సామాన్యముగా పూర్తిగా ఎట్లా పనిచేస్తుందో చూపించడానికి ఇచ్చాను. మంచి దేవుడున్నాడు మరియు ఆ మంచి దేవుని వ్యతిరేకించే బలమైన అపవిత్రాత్మ ఉన్నది. సాతాను విషయానికొచ్చేటప్పటికి, సాతాను తన ఉనికి విషయంలో ఇంకను దేవుడు తనను సృష్టించాడన్న వాస్తవానికి కట్టుబడిన సృష్టము, వీలైనప్పుడెల్లా అతడు దేవునికి తనను శత్రువుగా చేసికొనేటప్పుడు ఈ వాస్తవాన్ని అడ్డురాకుండా చూచుకొంటాడు. సైతానుకు ఎంత శక్తిని ఆరోపిస్తాయో అనే విషయంలో ఈ మతములన్నియు వ్యత్యాసమును కల్గియున్నాయి. కాని అవన్నియును ప్రాథమిక ప్రణాళికను కల్గియున్నాయి. మంచి దేవునికి చెడ్డ సాతానుకు మధ్య ప్రాథమికమైన వ్యతిరేకత ఉన్నది. జాతికి సంబంధించిన మరియు సాంప్రదాయకమైన సంస్కృతులతోపాటు వివిధ మతములలో కనిపించే ట్రిక్‌స్టార్(చమత్కారి) అనే భావన మరియు సాతాను అనే ఆలోచనల మధ్యగల భేదమును చెప్పెదను. ట్రిక్‌స్టార్‌కి ఒక మంచి ఉదాహరణ అమెరికాలోని స్వదేశీ మిథాలజీలోనున్న కాయియోట్ (తోడేలు వంటి అడవి కుక్క). సృష్టికర్తయైన దేవునికి మరియు ప్రజలకు అప్పుడప్పుడు హాని చేయుట ద్వారా అపకారము చేస్తాడు, కాని అతడు పూర్తిగా చెడ్డవాడు కాదు, నైతికంగా పతనమైనవాడు మాత్రమే. ట్రిక్‌స్టార్ (చమత్కారి) తనను సంతోషపరచుకొనుటకు మంచి చేయవచ్చును మరియు అతనికి అనుగుణంగా ఉండే చెడు పనులు చేస్తాడు. తరచుగా, అదంతయు ప్రజలు అతనితో ఏ విధంగా వ్యవహరిస్తారో దానిమీద ఆధారపడి ఉంటుంది. ఇంకొక ఉదాహరణ, ఆఫ్రికాలోని యొరూబ అనే జాతిలో ఎప్పుడునూ వేరే ఇతర

దేవుళ్ళకంటె ముందుగా ఆరాధించబడవలసిన ఏసు అనే దేవుడున్నాడు. ప్రజలు మత క్రతువుయొక్క ఆరంభములో ఆయనను ఆరాధించినట్లైతే, ఏసు సంతోషంగా ఉండడమేకాక, ఇతర దేవుళ్ళు ఆ ప్రజల ప్రార్థనలను వినేటట్లు చేస్తాడు. ప్రజలు మొదట అతని దగ్గరకు వెళ్ళుటకు మరచిపోయినట్లైతే, లేక ఏదో విధంగా ప్రజలు ఆయనకు బాధకలిగించినట్లైన, అప్పుడు హాని చేయుట ద్వారా తన సన్నిధిని తెలియపరచుకొంటాడు: ఎవరినో ఇంటి కప్పుమీదినుండి పడవేయుట ద్వారా, ఒక బిడ్డ చనిపోవుట ద్వారా, మొదలగునవి. కావున ట్రిక్‌స్టార్ పూర్తిగా చెడ్డ జీవి కాదు. చాల జాగ్రత్తగా వ్యవహరించవలసిన అసహ్యకరమైన వాడు మాత్రమే ఎందుకనగా అతడు చాల ఎక్కువగా నిలకడలేని వాడుగా ఉండును.

ఇప్పుడు మూడవ తరగతి అనగా అపవిత్రాత్మలు ఉన్నవి. ప్రజలు వీటియందు నమ్మకముంచినప్పుడెల్లా, అవి మామూలుగా సంఖ్యలో చాల ఉన్నవని అనుకొంటాయి. అవి కేవలము సామాన్యమైన ద్వేషమును కలిగినవిగా చూడబడుతాయి, ప్రాథమికంగా అవి ఎవరైనా, ఏ స్థలంలోనైనా, ఎప్పుడైనా వారి మార్గానికి అడ్డువస్తే వారికి హాని చేస్తాయి. కంకణములు లేక రక్షణకై ధరించు ఆభరణములు వంటి పవిత్రమైన వస్తువులు మరియు మత కర్మలతో ఒకడు తన్నుతాను రక్షించుకొనవలసిన అవసరమున్నది. కాని ఈ జీవులతో పోరాటము విశ్వానికి సంబంధించినది కాదు. ఇది మానవులు ప్రతి దినము ఈ అపవిత్ర ఆత్మలతో జరిపే యుద్ధము, కాని దేవుడు తన ముఖ్య విరోధితో జరిపే యుద్ధము కాదు. చాల సార్లు ఈ అపవిత్రాత్మలు శక్తివంతమైనవిగా ఎంచబడుతాయి కాని అనంతమైన శక్తిగలవిగా కాదు.

కాబట్టి ఇవి మూడు నమూనాలు, ఒకే సాతాను దేవుని ముఖ్య విరోధిగా, ట్రిక్‌స్టార్ (చమత్కారి) మరియు అనేకములైన అపవిత్రాత్మలు. హిందూత్వము వీటిలో దేనిని కలిగియున్నది? దీనికి జవాబు మూడవది, కాని ఒక మలుపుతో. పాశ్చాత్య ఏకదేవుని మతములోనున్నట్లు హిందూత్వములో ఒకేఒక్క సాతాను లేడు. ఒకేఒక్క దేవుడు లేడుకనుక దేవునికి ఒకేఒక్క విరోధి లేడు. దీనికి బదులు, చాల అపవిత్రాత్మలు ఉన్నాయి, కాని ఎక్కువైన చెడ్డ జీవులుకూడా ఉన్నాయి. హిందూత్వము మరియు బౌద్ధమతము, జైన మతములతోపాటు భారతదేశ మతములు చాల ఆత్మీయ జీవులతో కూడిన విశ్వమునకు మద్దతునిస్తాయి.

విశ్వముయొక్క నరకములో అట్టడుగున ఉన్న ప్రదేశాలలో బ్రతికే ఆత్మలున్నవి; భూమిమీద తిరిగే ఆకలితోకూడిన ఆత్మలున్నవి; గృహాలలో, వరి పొలాలలో మరియు అడవులలో నివసించే చాల ఆత్మలున్నవి. కాని అసురలు అని పిలువబడే గొప్ప శక్తి కలిగిన బలవంతమైన దయ్యపు దేవుళ్ళు కూడా ఉన్నారు. హిందూత్వములోని కొన్ని ప్రాచీన వ్రాతలలో రెండు రకాలైన దివ్య జీవులను గురించి మనము చదువుతాము, దేవతలు - " దేవుళ్ళు " - మరియు అసురలు - " ప్రభువులు ". ఆరంభములో వారి మధ్య మంచి మరియు చెడు అనెడి ప్రత్యేకమైన వ్యత్యాసమేమియు లేదు, కాని వారిని గురించిన కథలలో వారి మధ్య యుద్ధాలు ఒకదాని తర్వాత ఒకటి సంభవించుచుండెడివి మరియు దేవతలు గెలిచెడివారు. ఉదాహరణకు, ఇంద్రదేవ అసుర వరుణను ఓడిస్తాడు. హిందూ భావన అభివృద్ధి చెందేకొలది అసురలు ప్రజలకు హాని కలుగజేయుచు మరియు దేవుళ్ళతో సంఘర్షణలు సృష్టిస్తూ ద్వేషపూరితమైన జీవుల పాత్రలకు ఎక్కువగా బాధ్యతను వహిస్తారు. మహా కావ్యపద్యములలో మరియు పురాణములలో, దయ్యపు రాజులు (అసురలు) గొప్ప వీరులకు శత్రువులుగా ఉన్నారు, రాము మరియు అతనికి తగిన సహాయకుడైన హనుమాన్‌చే ఓడించబడిన దుష్ట ప్రభువు రావణ వంటి వారు.

కాని ఇక్కడ ఒక చిక్కు ముడి ఉన్నది. అసురలనుగురించి ఎవరును పూర్తిగా ప్రాథమికంగా చెడుగా అనుకొనకూడదు. వారు తరచుగా చాల చెడు పనులు చేయుదురు, మరియు వారు దేవతలకు శత్రువులనడంలో సందేహాము లేదు. అయినను, చివరికి దేవతలవలె వారు కూడా కేవలము అదే విషయాన్ని అనగా బలము (శక్తి) మరియు మహిమను ఆశించినారు. ఆ విషయానికొస్తే, దేవతలే నైతికంగా అస్పష్టంగా ఉన్నారు. ఇంద్ర, శివ, కృష్ణ, రక్త పిపాచియైన కాళిని గూర్చిన కథలను చదివినప్పుడు దేవుళ్ళుకూడా మంచివారు కానవసరములేదని తెలిసికొనవచ్చును. మొత్తం మీద, వారు అసురలకంటె మంచిగ ప్రవర్తిస్తారు కాని అసురలు నిజంగా పూర్తిగా చెడ్డవారు కాని విధంగా వారు మంచివారు కూడా కారు. (ఇదియును కాక, అద్వైత వేదాంత హిందూ సాంప్రదాయములో దేవుడు - బ్రహ్మాన్ - చివరికి మంచిచెడులకు అతీతుడు.) కాబట్టి, పరిస్థితి ఇది: పాశ్చాత్య అద్వైతములో పూర్తిగా దుష్టుడైన దయ్యముచే వ్యతిరేకించబడే పూర్తిగా మంచి దేవుడున్నాడు. ఇంకొకవైపు హిందూత్వములో, ఒక దాదాపుగా చెడుతనము కల్గిన

జీవుల సముదాయముచే వ్యతిరేకించబడే దాదాపు మంచితనము కల్గిన దేవుళ్ళున్నారు. ఈ పథకమంతటిలో ప్రాథమికమైన సందిగ్ధ స్థితి ముఖ్యమైనదిగా ఉన్నది. నిజంగా మంచి దేవుడు లేనపుడు నిజంగా " దయ్యము " కూడ ఉండలేదు.

గెర్హార్డ్ వోల్బర్గ్.